Adda247
Rounded one among the Four Options is Correct
GROUP II - 2012 ------ PAPER III



1. The economy in which the economic planning intends to allocate and utilize resources is known as

(1) Dual economy
(2) Mixed economy
(3) Socialist economy
(4) Closed economy

2. As per the advanced estimates released by the Central Statistical Office on 7th February 2012, the growth rate of agriculture and allied sectors in 2011 – 12 is

(1) 3·5 percent
(2) 3·8 percent
(3) 2·5 percent
(4) 4·2 percent

3. In the draft Sixth Five Year Plan of India, the novel idea included by the Government is

(1) Energy plan
(2) Perspective plan
(3) Rolling plan
(4) Peoples plan

4. In a developing economy, by removing all obstacles, the plan that seeks to achieve increased income and employment is called

(1) Manpower planning
(2) Structural planning
(3) Block level planning
(4) Development planning

1. వనరుల కేటాయింపు మరియు ఉపయోగాలనుద్దేశించు ఆర్థిక ప్రణాళికను కలిగియున్న ఆర్థిక వ్యవస్థను పిలిచేది

(1) ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ
(2) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
(3) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
(4) నియమిత ఆర్థిక వ్యవస్థ

2. ఫిబ్రవరి 7, 2012 నాడు కేంద్ర గణాంకాల కార్యాలయం విడుదల చేసిన ముందస్తు అంచనాల ప్రకారం 2011 – 12 లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వృద్ధిరేటు

(1) 3·5 శాతం
(2) 3·8 శాతం
(3) 2·5 శాతం
(4) 4·2 శాతం

3. భారత దేశ ఆరవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో ప్రభుత్వముచే చేర్చబడిన వినూత్న భావన

(1) ఇంధన ప్రణాళిక
(2) దీర్ఘదర్శి ప్రణాళిక
(3) నిరంతర ప్రణాళిక
(4) ప్రజా ప్రణాళిక

4. అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో అన్ని అవరోధాలను నిర్మూలిస్తూ, హెచ్చు ఆదాయము మరియు ఉద్యోగితను సాధించవలెనను ప్రణాళిక

(1) మానవశక్తి ప్రణాళిక
(2) వ్యవస్థాత్మక ప్రణాళిక
(3) బ్లాకు లెవల్ ప్రణాళిక
(4) అభివృద్ధి ప్రణాళిక

5. The mid-year analysis of economic survey for the year 2011 – 12 stated that Indian economy was expected to register a growth rate of

(1) 7·5 percent

(2) 8·4 percent

(3) 9·0 percent

(4) 8·0 percent

6. For improving the effectiveness and contribution of labour to overall production, the Twelfth Five Year Plan approach paper laid emphasis on

(1) Mechanization

(2) Higher wages

(3) Health care

(4) Skill building

7. In the era of economic planning in India, regional planning was introduced with the basic objective of ensuring

(1) Equal income to all regions

(2) Rapid development of backward regions

(3) Equal investment to all regions

(4) Equal development of all regions

8. In the Indian economy, the New Economic Policy initiated in 1991 intends to

(1) Reduce economic inequalities

(2) Reduce the people below poverty line

(3) Achieve regional equality

(4) All the above

5. 2011 – 12 ఆర్థిక సర్వే మధ్య సంవత్సర విశ్లేషణ ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ యొక్క ఆశించిన వృద్ధి రేటు

(1) 7·5 శాతము

(2) 8·4 శాతము

(3) 9·0 శాతము

(4) 8·0 శాతము

6. మొత్తం ఉత్పత్తిలో శ్రామికుల సామర్థ్యాన్ని మరియు వాటావంతును పెంచుటకు పన్నెండవ పంచవర్ష ప్రణాళిక అప్రోచ్ పేపర్‌లో నొక్కివక్కాణించినది

(1) యాంత్రికీకరణ

(2) హెచ్చు వేతనాలు

(3) ఆరోగ్య రక్షణ

(4) నైపుణ్య నిర్మాణము

7. భారత దేశ ప్రణాళిక శకంలో ప్రవేశపెట్టబడిన ప్రాంతీయ ప్రణాళిక ముఖ్య లక్ష్యం

(1) అన్ని ప్రాంతాల ఆదాయాన్ని సమానం చేయుట

(2) వెనుకబడిన ప్రాంతీయ శీఘ్ర అభివృద్ధి

(3) అన్ని ప్రాంతాలకు పెట్టుబడి సమానం చేయుట

(4) అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి

8. భారత ఆర్థిక వ్యవస్థలో 1991 లో ప్రవేశ పెట్టిన నూతన ఆర్థిక విధాన ఉద్దేశ్యము

(1) ఆర్థిక అసమానతలు తగ్గించుట

(2) దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని తగ్గించుట

(3) ప్రాంతీయ సమానత్వాన్ని సాధించుట

(4) పైన చెప్పినవి అన్నీ

Adda247

9. During the post reforms period of 20 years, the real per capita income of India increased by

(1) 2·5 times

(2) 3·0 times

(3) 3·3 times

(4) 2·8 times

10. Globalization is a process among the countries that allows the free flow of goods and services and

(1) Investment

(2) Technology

(3) Labour

(4) All the above

11. In a developing economy, the higher rate of expansion in currency with the public and reserves as compared to that in deposits, leads to a decrease in the

(1) Money transactions

(2) Money multiplier

(3) Liquidity

(4) Rate of interest

12. The monetary policy of 2011 was based on the premise that over the long run high inflation is inimical to sustained growth as it harms investment by

(1) Reducing its efficiency

(2) Increasing rate of interest

(3) Creating uncertainty

(4) Depleting capital stock

9. సంస్కరణల అనంతర ఇరవై సంవత్సరాల కాలంలో భారత దేశ వాస్తవ తలసరి - ఆదాయ పెరుగుదల

(1) 2·5 రెట్లు

(2) 3·0 రెట్లు

(3) 3·3 రెట్లు

(4) 2·8 రెట్లు

10. ప్రపంచీకరణ ప్రక్రియ వివిధ దేశాలమధ్య అనుమతించే స్వేచ్ఛా ప్రవాహము వస్తు, సేవలు మరియు

(1) పెట్టుబడి

(2) సాంకేతిక పరిజ్ఞానము

(3) శ్రామికులు

(4) పైన చెప్పినవి అన్నీ

11. ఒక అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో డిపాజిట్లతో పోల్చినచో ప్రజలతో నున్న కరెన్సీ విస్తరణ అధిక రేటు మరియు రిజర్వులు దేని తగ్గుదలకు దారితీయును ?

(1) ద్రవ్య లావాదేవీలు

(2) ద్రవ్య గుణకము

(3) ద్రవ్యత్వము

(4) వడ్డీ రేటు

12. 2011 ద్రవ్య విధానపు ఆధారిత ప్రకారం దీర్ఘకాలంలో పెరుగుచున్న ద్రవ్యోల్బణము నిలకడ వృద్ధికి ప్రతిబంధకమయ్యేది పెట్టుబడిని క్షీణింపజేయుట

(1) సామర్థ్యాన్ని తగ్గించుట ద్వారా

(2) వడ్డీరేటు పెంచుట ద్వారా

(3) అనిశ్చిత కల్పించుట ద్వారా

(4) మూలధన నిల్వను తగ్గించుట ద్వారా

Adda247

13. The principal way in which fiscal consolidation in India has to be achieved is by raising the tax – GDP ratio and

(1) Reducing subsidies

(2) Scaling down interest payments

(3) Abolition of tax exemptions

(4) Cutting down wasteful expenditure

14. In developing economies, the rate of capital accumulation is the important factor that determines

(1) National income

(2) Economic growth

(3) Savings mobilization

(4) Employment generation

15. According to the 1981 Census, those who are engaged in economic labour for less than 6 months in a year are called

(1) Main workers

(2) Agricultural labourers

(3) Marginal workers

(4) Seasonal workers

16. NABARD is implementing the Agricultural Debt Waiver and Debt Relief Scheme 2008 in respect of cooperative banks and

(1) Regional rural banks

(2) Commercial banks

(3) Non-bank financial institutions

(4) Micro finance institutions

13. భారత దేశంలో కోశసంబంధ ఏకీకరణ సాధించుటకు ముఖ్యమైన మార్గము పన్ను – స్థూల జాతీయ ఉత్పత్తి నిష్పత్తి పెంచుట మరియు

(1) సబ్సిడీలను తగ్గించుట

(2) వడ్డీ చెల్లింపులను తగ్గించుట

(3) పన్ను మినహాయింపులను రద్దు చేయుట

(4) వృథా వ్యయాన్ని తగ్గించుట

14. అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థల్లో మూలధన సంచయన రేటు ఒక ముఖ్య అంశంగా నిర్ణయించేది

(1) జాతీయాదాయము

(2) ఆర్థిక వృద్ధి

(3) పొదుపు సేకరణ

(4) ఉద్యోగ కల్పన

15. 1981 జనాభా లెక్కల ప్రకారము సంవత్సరంలో ఆరు నెలల కంటే తక్కువ కాలము సంపాదనే శ్రమ (economic labour) లో నున్నవారిని పిలిచేది

(1) ప్రధాన పనివారు

(2) వ్యవసాయ కార్మికులు

(3) ఉపాంత పనివారు

(4) ఋతు సంబంధ పనివారు

16. నాబార్డు సంస్థ శ్రమలు చేయుచున్న వ్యవసాయ ఋణమాఫీ మరియు ఋణ విమోచనత (Relief) పథకము 2008 సంబంధించినది సహకార బ్యాంకులకు మరియు

(1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

(2) వాణిజ్య బ్యాంకులు

(3) బ్యాంకేతర విత్త సంస్థలు

(4) సూక్ష్మ విత్త సంస్థలు

Adda247

**17.** From 2005 – 06, Gross Capital Formation in agriculture and allied sectors, as a proportion of the value added by agriculture to Gross Domestic Product in the Indian economy, has been

(1) Decreasing

(2) Increasing

(3) Constant

(4) Fluctuating

**18.** The National Manufacturing Policy of India attempts to simplify business regulations and clarification to reduce transactions costs for industry and

(1) Provide lower rate credit

(2) Develop infrastructural facilities

(3) Provide marketing facilities

(4) Improve its competitive position

**19.** According to the 2001 Census, Maharashtra State in the Indian economy accounts for the largest

(1) Female population

(2) Slum population

(3) Working population

(4) Agricultural workers

**20.** Fixed stock resources that form a part of the natural resources of a country are

(1) Land resources

(2) Mineral resources

(3) Fossil fuels

(4) All the above

**17.** 2005 – 06 నుండి వ్యవసాయ మరియు అనుబంధరంగాల స్థూల మూలధన కల్పన భారత ఆర్థిక వ్యవస్థ స్థూల జాతీయోత్పత్తికి వ్యవసాయ రంగ విలువ చేకూరిత నిష్పత్తి

(1) తగ్గుచున్నది

(2) పెరుగుచున్నది

(3) స్థిరంగా నున్నది

(4) మారుతూ ఉన్నది

**18.** భారత జాతీయ తయారీ విధానము వ్యాపార నిబంధనలను మరియు వివరాలను సూక్ష్మీకరించుట ద్వారా సాధించాలనుకునేది పారిశ్రామిక లావాదేవీల వ్యయాన్ని తగ్గించుట మరియు

(1) తక్కువ రేటు పరపతి కల్పన

(2) అవస్థాపక సౌకర్యాలు అభివృద్ధి చేయుట

(3) మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించుట

(4) పోటీతత్వ స్థాయిని పెంచుట

**19.** 2001 జనాభా లెక్కల ప్రకారము భారత ఆర్థిక వ్యవస్థలోని మహారాష్ట్ర రాష్ట్రము కలిగియున్నది అత్యధిక

(1) స్త్రీల జనాభా

(2) మురికివాడల జనాభా

(3) పనివారల జనాభా

(4) వ్యవసాయ పనివారు

**20.** ఒక దేశ సహజవనరులలో భాగమైన స్థిరమైన నిల్వగల వనరులు

(1) భూ వనరులు

(2) ఖనిజ వనరులు

(3) శిధిలాల నుండి లభించే (fossil) ఇంధనాలు

(4) పైన చెప్పినవి అన్నీ

Adda247

21. According to Central Statistical Office data with base in 2004 – 05, the index of industrial production of manufacturing sector in 2010 – 11 was

(1) 165·5
(2) 142·9
(3) 175·7
(4) 135·9

22. The institution in India that provides financial assistance to large scale public limited companies and cooperatives is

(1) IDBI
(2) IFCI
(3) ICICI
(4) BIFR

23. If the Central Bank of a country wants to revalue its currency it intervenes in the foreign exchange market by selling off

(1) Domestic currency stock
(2) Foreign stock exchange obligations
(3) Foreign exchange reserves
(4) External Commercial Borrowings

24. Under the capital account of Balance of Payments, the one that can be classified as debt or equity and short or long term is

(1) Capital inflows
(2) Securities inflows
(3) Foreign exchange inflows
(4) Foreign debt inflows

25. A growing imbalance in the Balance of Payments of India is due to the growing trade deficit as percentage of Gross Domestic Product and growing

(1) Capital account deficit
(2) External Commercial Borrowings
(3) Foreign investment flows
(4) Current account deficit

21. 2004 – 05 ఆధారిత కేంద్ర గణాంకాల కార్యాలయము గణాంకాల ప్రకారం 2010 – 11 లో తయారీ రంగ పారిశ్రామిక ఉత్పత్తి సూచి

(1) 165·5
(2) 142·9
(3) 175·7
(4) 135·9

22. భారత దేశంలో భారీ తరహా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకు మరియు సహకార సంస్థలకు ఆర్థిక సహాయాన్ని అందించే సంస్థ

(1) ఐ.డి.బి.ఐ.
(2) ఐ.ఎఫ్.సి.ఐ.
(3) ఐ.సి.ఐ.సి.ఐ.
(4) బి.ఐ.ఎఫ్.ఆర్.

23. తన కరెన్సీని పునర్మూల్యాంకనము చేయాలనుకునే కేంద్రీయ బ్యాంకు విదేశీ మారక మార్కెట్‌లో జోక్యం చేసుకుని దీనిని అమ్మును

(1) జాతీయ కరెన్సీ నిల్వ
(2) విదేశీ మారక నిల్వల బాధ్యతలు
(3) విదేశీ మారక నిల్వలు
(4) విదేశీ (బాహ్య) వాణిజ్య అప్పులు

24. విదేశీ మారక చెల్లింపుల శేషములోని మూలధన ఖాతాలో వర్గీకరించబడిన డెట్ లేక ఈక్విటీ మరియు స్వల్ప లేక దీర్ఘకాల అంశాలు

(1) మూలధన ప్రవేశ ప్రవాహాలు
(2) సెక్యూరిటీల ప్రవేశ ప్రవాహాలు
(3) విదేశీ మారక ప్రవేశ ప్రవాహాలు
(4) విదేశీ ఋణ ప్రవేశ ప్రవాహాలు

25. భారత దేశ విదేశీ మారక చెల్లింపుల అసమానతల పెరుగుదలకు కారణము జాతీయ స్థూల ఉత్పత్తి శాతంలో పెరుగుచున్న వ్యాపారలోటు మరియు పెరుగుచున్న

(1) మూలధన ఖాతా లోటు
(2) విదేశీ (బాహ్య) వాణిజ్య అప్పులు
(3) విదేశీ పెట్టుబడి ప్రవాహాలు
(4) కరెంటు ఖాతా లోటు

**26.** In a nation like India with capital controls, there are interventions possible which do not entail the Reserve Bank of India buying or selling

(1) Financial assets

(2) Capital market instruments

(3) Foreign currency

(4) Foreign capital investment

**27.** Concealed unemployment in a developing economy prevails in a situation of providing employment in a/an

(1) Inefficient manner

(2) Efficient manner

(3) Rational manner

(4) Controlled manner

**28.** The important purpose of the tenancy reform legislation made by the government was to

(1) Enact fixation of fair rent

(2) Afford security of tenure to tenants

(3) Conferment of ownership right on tenants in some cases

(4) All the above

**29.** In India, the land ceiling legislation was actually introduced by the State Governments during the

(1) First Five Year Plan

(2) Second Five Year Plan

(3) Third Five Year Plan

(4) 1966 – 68 Annual Plans

**30.** On the eve of independence, the Indian economy experienced retarded economic development due to

(1) Long time British rule

(2) Shortage of capital

(3) Caste system

(4) All the above

**26.** మూలధన నియంత్రణలున్న భారత దేశములాంటి దేశంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు వీటి అమ్మకము, కొనుగోలుకు వీలుకాని జోక్యములు సాధ్యమే (interventions)

(1) విత్త సంబంధ ఆస్తులు

(2) మూలధన మార్కెట్ సాధనాలు

(3) విదేశీ కరెన్సీ

(4) విదేశీ మూలధన పెట్టుబడి

**27.** ఒక అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో గుప్త నిరుద్యోగిత ఉండే పరిస్థితిలో ఉద్యోగిత కల్పన జరిగే పద్ధతి

(1) అసమర్థ పద్ధతి

(2) సమర్థవంతమైన పద్ధతి

(3) సహేతుక పద్ధతి

(4) నియంత్రణ పద్ధతి

**28.** ప్రభుత్వం చేసిన కౌలుదారు సంస్కరణల చట్టం యొక్క ముఖ్య ఆశయము

(1) సముచిత భాటక నిర్ణయం చేయుట

(2) కౌలుదారుకు కాలపరిమితి సెక్యూరిటీ కల్పించుట

(3) కొంత మంది కౌలుదారులకు యాజమాన్య హక్కు కల్పించుట

(4) పైన చెప్పినవి అన్నీ

**29.** భారత దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని వాస్తవంగా ప్రవేశపెట్టిన కాలము

(1) మొదటి పంచవర్ష ప్రణాళిక

(2) రెండవ పంచవర్ష ప్రణాళిక

(3) మూడవ పంచవర్ష ప్రణాళిక

(4) 1966 – 68 వార్షిక ప్రణాళికలు

**30.** భారత దేశము స్వాతంత్ర్యము పొందిన సమయంలో మందకొడి ఆర్థికాభివృద్ధి అనుభవాన్ని పొందుటకు కారణము

(1) దీర్ఘకాల బ్రిటిషుపాలన

(2) మూలధన కొరత

(3) కుల వ్యవస్థ

(4) పైన చెప్పినవి అన్నీ

31. As per the data published by the office of the Registrar General, India, the Indian States with lowest literacy rates in 2011 next to Bihar are

(1) Orissa and Meghalaya

(2) Arunachal Pradesh and Jharkhand

(3) Assam and Nagaland

(4) Tripura and Uttar Pradesh

32. Smaller size of the market is the primary cause of underdevelopment according to

(1) Balanced growth theory

(2) Unbalanced growth theory

(3) Unlimited supplies of labour theory

(4) Critical minimum effort theory

33. During the British rule, Indian economy was underdeveloped and dependent because of the change in foreign trade and

(1) Land tenure system

(2) Commercialization of agriculture

(3) Occupational structure

(4) Decay of handicrafts

34. The economy where the factors of production are for sale, factors of production are sold in the market and there is free movement of goods and factors of production is called

(1) Market economy

(2) Closed economy

(3) Socialist economy

(4) Mixed economy

31. భారత దేశ రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం వారు ముద్రించిన గణాంకాల ప్రకారము 2011 లో బీహారు తర్వాత అత్యల్ప అక్షరాస్యత రేటు కల్గిన భారత దేశ రాష్ట్రాలు

(1) ఒరిస్సా మరియు మేఘాలయ

(2) అరుణాచల్ ప్రదేశ్ మరియు ఝార్ఖండ్

(3) అస్సాం మరియు నాగాలాండు

(4) త్రిపుర మరియు ఉత్తర ప్రదేశ్

32. అల్ప అభివృద్ధికి ప్రధాన కారణము తక్కువ పరిమాణం గల మార్కెట్ అని చెప్పిన సిద్ధాంతము

(1) సంతులిత వృద్ధి సిద్ధాంతము

(2) అసంతులిత వృద్ధి సిద్ధాంతము

(3) అపరిమిత శ్రామిక సప్లై సిద్ధాంతము

(4) క్రిటికల్ మినిమమ్ ఎఫర్ట్ సిద్ధాంతము

33. బ్రిటిష్ పాలన కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ అల్ప వృద్ధి మరియు ఆధారిత వ్యవస్థగా నుండుటకు కారణాలు విదేశీవర్తకములో మార్పులు మరియు

(1) భూ కాలపరిమితి విధానము

(2) వ్యవసాయ వాణిజ్యీకరణ

(3) వృత్తుల వారీ వ్యవస్థ

(4) హస్తకళలు అంతరించుట

34. ఉత్పత్తిని విక్రయించుట, ఉత్పత్తి కారకాలు మార్కెట్లో అమ్ముట మరియు వస్తువులు మరియు ఉత్పత్తి కారకాల స్వేచ్ఛ గమనము కలిగిన ఆర్థిక వ్యవస్థ

(1) మార్కెట్ ఆర్థిక వ్యవస్థ

(2) నియమిత ఆర్థిక వ్యవస్థ

(3) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

(4) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

35. The market imperfections in an under-developed country are best reflected in

(1) Price rigidity

(2) Factor immobility

(3) Lack of specialization

(4) All the above

36. The main feature of an under-developed country is the existence of

(1) Caste system

(2) Vicious circle of poverty

(3) Joint family system

(4) Under-employment

37. Any firm, organization or government agency which organizes the factors of production and determines their price is called

(1) Production unit

(2) Public sector unit

(3) Sole proprietor

(4) Joint venture

38. According to whom is economic growth a relation between rates of increase in capital and the working force on the one hand, and increase in population on the other, such that per capita output is rising ?

(1) Ragnar Nurkse

(2) Hirschman

(3) W.W. Rostow

(4) A.W. Lewis

35. అల్ప అభివృద్ధి దేశంలోని మార్కెట్ అపరిపూర్ణతలు శ్రేష్ఠముగా ప్రతిబింబించేది

(1) ధర మార్పులేమి (rigidity)

(2) ఉత్పత్తి కారకాల గమనశీలత లేమి

(3) ప్రత్యేకీకరణ కొరత

(4) పైన చెప్పినవి అన్నీ

36. అల్ప అభివృద్ధి దేశపు ముఖ్య లక్షణము దీనిని కలిగియుండుట

(1) కుల వ్యవస్థ

(2) పేదరిక విషవలయము

(3) ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

(4) అల్ప ఉద్యోగిత

37. ఉత్పత్తి కారకాలను వ్యవస్థీకరిస్తూ మరియు వాటి ధరలను నిర్ణయిస్తూ ఉండే ఏదేని సంస్థ, వ్యవస్థ లేక ప్రభుత్వ ప్రతినిధిని పిలిచేది

(1) ఉత్పత్తి యూనిట్

(2) ప్రభుత్వ రంగ యూనిట్

(3) ఏకైక యజమాని

(4) ఉమ్మడి వ్యాపారము

38. తలసరి ఉత్పత్తి పెరుగుచున్నప్పుడు, ఒక వైపు మూలధనము మరియు పనివారల పెరుగుదల రేట్లకు వేరొక వైపు జనాభా పెరుగుదలకు మధ్య గల సంబంధాన్ని ఆర్థిక వృద్ధిగా వివరించిన అర్థ శాస్త్రవేత్త ఎవరు ?

(1) రాగ్నార్ నర్క్సే

(2) హర్ష్‌మాన్

(3) డబ్ల్యు.డబ్ల్యు. రోస్టో

(4) ఎ.డబ్ల్యు. లెవీస్

Adda247

39. The distributive pattern of interest payment and income in a country determines the extent of

(1) Debt burden
(2) Debt management
(3) Income inequalities
(4) Fiscal deficit

40. Short term rupee resources comprise borrowing from term money and

(1) Commercial papers
(2) Term deposits
(3) Certificate of deposit
(4) All the above

41. Money makes capital more productive with its ability to make capital more liquid and its increasing

(1) Durability
(2) Mobility
(3) Store value
(4) Utility

42. The total money supply in India in a given time period equals the sum of currency money and

(1) Credit money
(2) Money in circulation
(3) Deposits money
(4) Liquid money

43. The ratio which is maintained by the commercial banks in India between the customer deposits and bills discounted is called

(1) Liquidity ratio
(2) Credit deposit ratio
(3) Optimum reserve ratio
(4) Minimum reserve ratio

39. ఒక దేశంలోని వడ్డీ చెల్లింపులతీరు మరియు ఆదాయ పంపిణీ తీరు దీని స్థాయిని నిర్ణయిస్తుంది

(1) ఋణ భారము
(2) ఋణ యాజమాన్యము
(3) ఆదాయ అసమానతలు
(4) కోశ లోటు

40. స్వల్ప కాల రూపాయి వనరులు కలిగియుండేది కాలపరిమితి ద్రవ్యము నుండి ఋణాలు మరియు

(1) కమర్షియల్ పేపర్స్
(2) కాలపరిమితి డిపాజిట్లు
(3) డిపాజిట్ సర్టిఫికేట్లు
(4) పైన చెప్పినవి అన్నీ

41. ద్రవ్యము మూలధనాన్ని ఎక్కువ ఉత్పాదకత గలదిగా చేయుట దానికి మూలధనానికి హెచ్చు ద్రవ్యత్వాన్ని కల్గించే శక్తి ద్వారా మరియు దాని యొక్క పెరుగుచున్న

(1) మన్నిక ద్వారా
(2) గమనశీలత ద్వారా
(3) నిల్వ విలువ ద్వారా
(4) ప్రయోజనము ద్వారా

42. ఒక నిర్దిష్ట కాలంలో భారత దేశంలోని మొత్తం ద్రవ్యసప్లయికి సమానమయ్యేది కరెన్సీ ద్రవ్య మొత్తము మరియు

(1) పరపతి ద్రవ్యము
(2) చలామణిలో నున్న ద్రవ్యము
(3) డిపాజిట్ల ద్రవ్యము
(4) ద్రవ్యతుల్య ద్రవ్యము

43. భారత దేశంలోని వాణిజ్య బ్యాంకులు కస్టమర్ డిపాజిట్లు మరియు డిస్కౌంటు బిల్లుల మధ్య నిర్వహించే నిష్పత్తిని పిలిచేది

(1) ద్రవ్యత్వపు నిష్పత్తి
(2) పరపతి డిపాజిట్ల నిష్పత్తి
(3) అభిలషణీయ రిజర్వు నిష్పత్తి
(4) కనిష్ట రిజర్వు నిష్పత్తి

Adda247

44. Moderation in the growth of narrow money (M1) as against broad money (M3) is on account of the decline in the growth of

(1) Deposits and credit
(2) Non-performing assets
(3) Deposits and currency
(4) Cash reserve ratio

45. In India 12·3 percent of the assets of the total financial system are owned by the

(1) Cooperative banks
(2) Regional rural banks
(3) NABARD
(4) Non-Banking Financial companies

46. The open market operations by the Reserve Bank of India relate to the sale and purchase of

(1) Public sector stocks
(2) Corporate securities
(3) Government securities
(4) Foreign securities

47. A major structural change in indirect taxes in the form of a wider tax base and rationalization of excise duties was the result of the introduction of

(1) Presumptive tax
(2) Service tax
(3) Value added tax
(4) Minimum alternate tax

44. బ్రాడ్‌మనీ (M3) కి వ్యతిరేకంగా నారోమనీ (M1) వృద్ధిని అధునీకరించే అంశము దీని పెరుగుదలలో గల క్షీణత

(1) డిపాజిట్లు మరియు పరపతి
(2) నాన్ పర్‌ఫార్మింగ్ ఆస్తులు
(3) డిపాజిట్లు మరియు కరెన్సీ
(4) నగదు రిజర్వ్ నిష్పత్తి

45. భారత దేశంలోని మొత్తం విత్త వ్యవస్థ ఆస్తులలో 12·3 శాతం వీరి యాజమాన్యంలో నున్నది

(1) సహకార బ్యాంకులు
(2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
(3) నబార్డ్ (NABARD)
(4) బ్యాంకేతర విత్త కంపెనీలు

46. భారత రిజర్వు బ్యాంకు నిర్వహించే బహిర్గత మార్కెట్ కార్యకలాపాలు దీని అమ్మకము మరియు కొనుగోలుకు సంబంధించినవి

(1) ప్రభుత్వ రంగ స్టాకులు
(2) కార్పొరేటు సెక్యూరిటీలు
(3) గవర్నమెంటు సెక్యూరిటీలు
(4) విదేశీ సెక్యూరిటీలు

47. విస్తారమైన టాక్స్‌బేస్ మరియు ఎక్సైజు సుంకాల సుసంబద్ధీకరణ రూపంలో పరోక్ష పన్నుల్లో వచ్చిన పెద్ద వ్యవస్థాపరమైన మార్పునకు కారణము దీనిని ప్రవేశపెట్టుట

(1) ప్రిజమ్‌ప్టివ్ టాక్సు
(2) సర్వీసు టాక్సు
(3) వాల్యూ ఆడెడ్ టాక్స్
(4) మినిమమ్ ఆల్టర్నేట్ టాక్స్

Adda247

48. The commercial borrowings, NRI deposits and multilateral borrowings together constitute a country's

(1) Total external debt

(2) Short-term external debt

(3) Total foreign direct investment

(4) Long-term external debt

48. వాణిజ్య ఋణాలు, ప్రవాస భారతీయుల డిపాజిట్లు బహుపక్షీయ ఋణాలు కలిపితే అయ్యేది ఒక దేశపు

(1) మొత్తం బహిర్గత ఋణము

(2) స్వల్పకాలిక బహిర్గత ఋణము

(3) మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి

(4) దీర్ఘకాల బహిర్గత ఋణము

49. The pattern of past behaviour, propensity to save and the tax system in a developing economy together influence the mobilization of

(1) Capital investment

(2) Tax revenues

(3) Internal borrowings

(4) Domestic savings

49. గతంలోని ప్రవర్తనా తీరు, పొదుపు ప్రవృత్తి మరియు అభివృద్ధి చెందు చున్న ఆర్థిక వ్యవస్థలోని పన్నుల విధానము కలసి దీని సమీకరణను ప్రభావితం చేస్తాయి

(1) మూలధన పెట్టుబడి

(2) పన్ను రాబడులు

(3) దేశీయ ఋణాలు

(4) దేశీయ పొదుపు

50. In the budget component of borrowings and other liabilities, the receipts that remain in the cash balance of the Central Government are the receipts in respect of the

(1) Non-plan expenditure

(2) Domestic debt buyback scheme

(3) Plan expenditure

(4) Market stabilization scheme

50. బడ్జెట్‌లోని ఋణాలు మరియు ఇతర అప్పులు అంశంలోని కేంద్ర ప్రభుత్వ క్యాష్ బ్యాలెన్స్‌లో ఉండే రిసీప్టులు దీనికి సంబంధించిన రిసీప్టులు

(1) ప్రణాళికేతర వ్యయము

(2) దేశీయ ఋణ బైబ్యాక్ పథకము

(3) ప్రణాళిక వ్యయము

(4) మార్కెట్ స్థిరీకరణ పథకము

51. National Food Security Bill seeks to correct the under-consumption by the poor and other vulnerable sections and when operationalized might entail some rise in the levels of

(1) Food prices

(2) Subsidy

(3) Consumption

(4) Per capita monthly expenditure

51. జాతీయ ఆహార భద్రత బిల్లు పేదల మరియు ఇతరబడుగు వర్గాల అల్ప వినియోగాన్ని సరిచేయుటకు ఉద్దేశింపబడినదే అయినా అమలులో దీని పెరుగుదల స్థాయిని అనుమతిస్తుంది

(1) ఆహార ధరలు

(2) సబ్సిడీలు

(3) వినియోగము

(4) తలసరి నెలవారీ వ్యయము

Adda247

52. The price policy seeks to evolve a balanced and integrated price structure in keeping with the overall needs of the economy and to achieve this the government announces

(1) Procurement prices

(2) Administered prices

(3) Minimum support prices

(4) Consumer prices

53. As a major policy initiative, Qualified Foreign Investors were allowed to invest in the Indian equity market in 2012 with a view to widen the class of investors and

(1) Attract more foreign funds

(2) Reduce market volatility

(3) Deepen capital market

(4) All the above

54. In the Indian economy, the food price index consists of two sub-components namely primary food articles and

(1) Agro-processed food products

(2) Consumer used food products

(3) Manufactured food products

(4) Market supplied food products

55. In the Indian economy, economic growth, distributive justice and price stability are the important objectives of

(1) Monetary policy

(2) Fiscal policy

(3) Budget policy

(4) Financial policy

52. ధరల విధానము ఆశించేది ఆర్థిక వ్యవస్థ మొత్తం అవసరాలను దృష్టిలో నుంచుకొని ఒక సంతులిత మరియు సమగ్ర ధరల వ్యవస్థను తయారు చేయుటకు ప్రభుత్వం ప్రకటించేది

(1) సేకరణ ధరలు

(2) అడ్మినిస్టర్డ్ ధరలు

(3) కనీస మద్దతు ధరలు

(4) వినియోగదారుని ధరలు

53. ఒక పెద్ద విధాన చర్యగా 2012 లో అర్హతగల విదేశీ పెట్టుబడిదారులను భారత ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడి పెట్టుటకు అనుమతించుటలో ఉద్దేశ్యము పెట్టుబడిదారుల వర్గాన్ని విస్తృత పరచుట మరియు

(1) ఎక్కువ విదేశీ నిధులను ఆకర్షించుట

(2) మార్కెట్ మార్పులను తగ్గించుట

(3) కాపిటల్ మార్కెట్ చొచ్చుకొని పోవునట్లు చేయుట (deepen)

(4) పైన చెప్పినవి అన్నీ

54. భారత ఆర్థిక వ్యవస్థలో ఆహార వస్తువుల ధరల సూచీ రెండు ఉప-అంశాలు కలిగియున్నది అవి ప్రాథమిక ఆహార వస్తువులు మరియు

(1) అగ్రో-ప్రాసెస్డ్ ఆహార వస్తువులు

(2) వినియోగదారు ఉపయోగించే ఆహార వస్తువులు

(3) తయారు చేయబడిన ఆహార వస్తువులు

(4) మార్కెటు సరఫరా చేయు ఆహార వస్తువులు

55. భారత ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక వృద్ధి, విభాగ న్యాయము మరియు ధరల స్థిరీకరణ అంశాలు లక్ష్యాలుగా గల విధానము

(1) ద్రవ్య విధానము

(2) కోశ విధానము

(3) బడ్జెట్ విధానము

(4) విత్త విధానము

Adda247

**56.** The handling of India's inflation challenge consisted of a careful combination of efforts on the part of the Reserve Bank of India and the Government including

(1) Ministry of Finance

(2) Several other ministries

(3) Inter-ministerial group

(4) All the above

**57.** When aggregate demand exceeds aggregate supply under conditions of full employment, then emerges

(1) Spiral inflation

(2) Marked inflation

(3) Inflationary gap

(4) Hyper inflation

**58.** The theory of unbalanced growth assumes that active sector in an economy energizes

(1) Another active sector

(2) Sluggish sector

(3) All other sectors

(4) Financial sector

**59.** The rate at which commercial banks lend to the Reserve Bank of India is called

(1) Statutory rate

(2) Reserve repo rate

(3) Reselling rate

(4) Usurp rate

**60.** The UNDP published Human Development Report (2011) estimates the Human Development Index in terms of

(1) Living a long and healthy life

(2) Decent economic standard of living

(3) Education and knowledge

(4) All the above

**56.** భారత దేశంలోని ద్రవ్యోల్బణ సవాళ్ళను ఎదుర్కొనుటకు సమగ్రంగా చర్యలు చేపట్టవలసినది భారత రిజర్వు బ్యాంకు, ప్రభుత్వము మరియు

(1) ఆర్థిక మంత్రిత్వ శాఖ

(2) అనేక ఇతర మంత్రిత్వ శాఖలు

(3) మంత్రిత్వ శాఖల మధ్య సమూహము (Inter-ministerial group)

(4) పైన చెప్పినవి అన్నీ

**57.** సంపూర్ణ ఉద్యోగితా స్థాయి నెలకొన్న పరిస్థితులలో సమిష్టి సప్లయి కంటే సమిష్టి డిమాండు ఎక్కువగా ఉన్నప్పుడు ఏర్పడేది

(1) స్పైరల్ ద్రవ్యోల్బణము

(2) మార్క్డ్ ద్రవ్యోల్బణము

(3) ద్రవ్యోల్బణ విరామము

(4) హైపర్ ద్రవ్యోల్బణము

**58.** అసంతులిత వృద్ధి సిద్ధాంతంలోని ప్రమేయము (assumption) ఆర్థిక వ్యవస్థలోని చురుకైన రంగం ఉత్తేజ పరచేది

(1) వేరొక చురుకైన రంగాన్ని

(2) మందకొడి (Sluggish) రంగాన్ని

(3) ఇతర అన్ని రంగాలను

(4) ఆర్థిక రంగాన్ని

**59.** వాణిజ్య బ్యాంకులు భారత రిజర్వు బ్యాంకుకు అప్పు ఇచ్చే రేటు

(1) స్టాట్యుటరీ రేటు

(2) రిజర్వు రీపో రేటు

(3) రీసెల్లింగ్ రేటు

(4) ఉసర్ప్ రేటు

**60.** యు.ఎన్.డి.పి. ప్రచురించే మానవాభివృద్ధి రిపోర్టు (2011) మానవాభివృద్ధి సూచికను అంచనావేయుటకు పరిగణించే అంశం

(1) ఆరోగ్యవంతమైన దీర్ఘకాల జీవనము

(2) మెరుగైన ఆర్థిక జీవన స్థాయి

(3) విద్య మరియు పరిజ్ఞానము

(4) పైన చెప్పినవి అన్నీ

Adda247

61. According to the Human Development Report 2011 on the global position, India finds its place in human development in

(1) Lower category countries

(2) Upper lower category countries

(3) Medium category countries

(4) Lower higher category countries

62. In an economy, the sum of national income at market prices and subsidies less indirect taxes is called

(1) National income at factor cost

(2) National income at market prices

(3) National income at current prices

(4) National income at constant prices

63. In the growth theory developed by Harrod – Domar, the factor emphasized by them was differential savings

(1) Mobilization

(2) Propensity

(3) Ratio

(4) Productivity

64. Growing population pressure in India has been one of the factors that has been hindering the efforts of the government to improve

(1) Standard of living of the people

(2) Human Development Index

(3) Quality of life of the people

(4) Investment in human capital

61. మానవాభివృద్ధి రిపోర్టు 2011 ప్రకారం ప్రపంచ దేశాల్లో భారత దేశం చేర్చబడిన కేటగరీ

(1) తక్కువ కేటగరీ దేశాలు

(2) ఎగువలోని తక్కువ కేటగరీ దేశాలు

(3) మధ్యస్త కేటగరీ దేశాలు

(4) తక్కువలోని ఎగువ కేటగరీ దేశాలు

62. ఒక ఆర్థిక వ్యవస్థ మార్కెట్ ధరల్లోని జాతీయాదాయము మరియు సబ్సిడీల మొత్తంలో పరోక్ష పన్నులు మినహాయిస్తే వచ్చేది

(1) కారకాల వ్యయం వద్ద జాతీయాదాయము

(2) మార్కెట్ ధరల్లో జాతీయాదాయము

(3) ప్రస్తుత ధరల్లో జాతీయాదాయము

(4) నిలకడ ధరల్లో జాతీయాదాయము

63. హారడ్ – డోమార్ వివరించిన వృద్ధి సిద్ధాంతంలో ప్రధాన అంశం వైవిధ్య పొదుపు

(1) సమీకరణ

(2) ప్రవృత్తి

(3) నిష్పత్తి

(4) ఉత్పాదకత

64. భారత దేశంలో పెరుగుతున్న జనాభా ఒత్తిడి ఒక ముఖ్యాంశమై దీనివి పెంపొందించవలెనను ప్రభుత్వ చర్యలకు ఆటంకం కలిగిస్తుంది

(1) ప్రజల జీవన స్థాయి

(2) మానవాభివృద్ధి సూచిక

(3) ప్రజల జీవిత నాణ్యత

(4) మానవ మూలధనంలో పెట్టుబడి

65. In India, the budgetary policy, monetary policy and the expansion of output together help the government in controlling

(1) Growing inequalities

(2) Enlarging unemployment

(3) Expanding rural-urban divide

(4) Rising prices

66. In the Indian tax system, the tax levied and collected by the Central Government but the proceeds are assigned to the State Governments is

(1) Corporation tax

(2) Customs duty

(3) Entertainment tax

(4) Terminal tax

67. In developing economies, foreign direct investment is a leading source of external financing that brings in capital and technical know-how into an economy and also increases its

(1) Interest payments

(2) Competitiveness

(3) Economic growth

(4) Debt burden

68. In the ranking of the States by Human Development Index in 1999 – 2000 and 2007 – 08, the top ranking three States in both the years were Kerala,

(1) Delhi and Himachal Pradesh

(2) Punjab and Maharashtra

(3) Tamil Nadu and Goa

(4) Haryana and Andhra Pradesh

65. భారత దేశంలో బడ్జెట్ విధానము, ద్రవ్యవిధానము మరియు ఉత్పత్తి పెంపుదల అంశాలు ప్రభుత్వం దీనిని నియంత్రించుటకు సహాయపడును

(1) పెరుగుచున్న అసమానతలు

(2) విస్తరిస్తున్న నిరుద్యోగిత

(3) పెరుగుచున్న గ్రామీణ-పట్టణ తేడాలు

(4) పెరుగుచున్న ధరలు

66. భారత పన్నుల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వంచే విధించబడి, వసూలు చేయబడిన ఈ పన్ను నుండి వచ్చిన రాబడిని రాష్ట్ర ప్రభుత్వాలకు చెందుచున్నది

(1) కార్పొరేషన్ పన్ను

(2) కస్టమ్స్ సుంకం

(3) వినోదపు పన్ను

(4) టెర్మినల్ పన్ను

67. అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విదేశీ పెట్టుబడులకు ఒక ప్రధాన మార్గమై దేశంలోకి మూలధనము మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించుటే గాక దీనిని పెంచును

(1) వడ్డీ చెల్లింపులు

(2) పోటీతత్వము

(3) ఆర్థిక వృద్ధి

(4) ఋణభారము

68. మానవాభివృద్ధి సూచీ ఆధారంగా రాష్ట్రాల క్రమనిర్ధాయకంలో 1999 – 2000 మరియు 2007 – 08 సంవత్సరాల్లో మొదటి మూడు ర్యాంకుల్లోనున్న రాష్ట్రాలు కేరళ మరియు

(1) ఢిల్లీ మరియు హిమాచల ప్రదేశ్

(2) పంజాబ్ మరియు మహారాష్ట్ర

(3) తమిళ నాడు మరియు గోవా

(4) హరియాణా మరియు ఆంధ్ర ప్రదేశ్

Adda247

69. In a developing economy like India, during the course of economic growth, the capital output ratio

(1) Decreases continuously

(2) Increases and decreases

(3) Increases continuously

(4) Decreases and increases

70. The value at the point around which the items in a distribution tend to be most heavily concentrated is called

(1) Geometric mean

(2) Arithmetic mean

(3) Mode

(4) Median

71. The reciprocal of the arithmetic mean of the reciprocal of the values is called

(1) Weighted average

(2) Harmonic mean

(3) Geometric mean

(4) Simple average

72. Measures of dispersion indicate the extent of the scatteredness of the items around a

(1) Measure of Central tendency

(2) Measure of Range

(3) Measure of Quartile deviation

(4) Measure of Coefficient of variation

73. A measure of relative variation which measures the magnitude of variation relative to the size whatever is being measured is

(1) Standard deviation

(2) Coefficient of variation

(3) Mean deviation

(4) Relative deviation

69. అభివృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థ లాంటి భారత దేశంలో ఆర్థిక వృద్ధి కొనసాగుతున్నప్పుడు మూలధన ఉత్పత్తి నిష్పత్తి

(1) నిరంతరం తగ్గుచుండును

(2) పెరుగును మరియు తగ్గును

(3) నిరంతరం పెరుగుచుండును

(4) తగ్గును మరియు పెరుగును

70. ఒక విభాజనంలోని అంశాల్లో చాలా ఎక్కువగా ఒక బిందువు చుట్టూ కేంద్రీకృతమయినచో దాని విలువను పిలిచేది

(1) గుణ మధ్యమము

(2) అంక మధ్యమము

(3) బహుళకము

(4) మధ్యగతము

71. అంకమధ్యమము యొక్క వ్యుత్క్రమ (reciprocal) విలువల సగటు వ్యుత్క్రమమును పిలిచేది

(1) భారిత సగటు

(2) హర మధ్యము

(3) గుణ మధ్యము

(4) సాధారణ సగటు

72. విస్తరణ కొలతలు సూచించేది దీని చుట్టూ గల అంశాల పరిక్షిప్త పరిమాణము

(1) కేంద్రీయ ప్రవృత్తి మాపనము

(2) వ్యాప్తి మాపనము

(3) చతుర్థాంశక విచలన మాపనము

(4) విచలన గుణక మాపనము

73. ఏ కొలమానంలోనైనా పరిమాణానకి సాపేక్ష విచలన స్థాయిని కొలిచే సాపేక్ష విచలన మాపకము

(1) ప్రామాణిక విచలనము

(2) విచలన గుణకము

(3) సగటు విచలనము

(4) సాపేక్ష విచలనము

Adda247

74. A symmetrical distribution in which all the moments about the mean are not equal to zero is said to be

(1) Skewness
(2) Normal distribution
(3) Asymmetrical distribution
(4) Kurtosis

75. Index number measures the combined fluctuations in

(1) Individual series
(2) Discrete series
(3) Group of series
(4) Open end series

76. In the estimation of Gross State Domestic Product of Andhra Pradesh State, the sub-sectors considered in the secondary sector are Manufacturing and

(1) Electricity
(2) Gas and water supply
(3) Construction
(4) All the above

77. As per the Socio-Economic Survey of Andhra Pradesh 2011 – 12 the advanced estimates, the Gross State Domestic Product has shown a growth of

(1) (–) 1·54 percent
(2) 6·2 percent
(3) 5·6 percent
(4) (–) 1·77 percent

78. Gross value added in a given year in a State is equal to the gross value of output less

(1) Depreciation amount
(2) Value of inputs
(3) Input subsidies
(4) Value added tax

74. ఒక సౌష్టవ విభాజనములో సగటు పరంగా ఉన్న ఘాతుకలు సున్నకు సమానం కాని దాన్ని పిలిచేది

(1) అసౌష్టవము
(2) సామాన్య విభాజనము
(3) అసౌష్టవాకార విభాజనము
(4) కకుదత్వము

75. సూచీ సంఖ్యలు కొలిచేది దీనిలోని సంయుక్త హెచ్చు తగ్గులు

(1) వైయక్తిక శ్రేణులు
(2) విచ్ఛిన్న శ్రేణులు
(3) శ్రేణుల సమూహము
(4) ఒపన్ ఎండ్ శ్రేణులు

76. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిని అంచనావేయుటలో పరిగణలోనికి తీసుకునే ద్వితీయ రంగ ఉపరంగాలు, తయారీ రంగం మరియు

(1) విద్యుత్తు
(2) వాయువు మరియు నీటి సరఫరా
(3) నిర్మాణము
(4) పైన చెప్పినవి అన్నీ

77. సాంఘిక ఆర్థిక సర్వే ఆంధ్ర ప్రదేశ్ 2011 – 12 ప్రకారం రాష్ట్ర స్థూల ఉత్పత్తి ముందస్తు అంచనాలు తెలియజేయు వృద్ధి

(1) (–) 1·54 శాతము
(2) 6·2 శాతము
(3) 5·6 శాతము
(4) (–) 1·77 శాతము

78. ఒక రాష్ట్రంలో ఒక సంవత్సరంలో కలుపబడిన స్థూల విలువ సమానమయ్యేది ఉత్పత్తి చేసిన అన్ని వస్తు సేవల విలువ నుండి దీనిని తగ్గించినప్పుడు

(1) తరుగుదల మొత్తము
(2) ఉత్పాదకాల విలువ
(3) ఉత్పాదకాల సబ్సిడీలు
(4) విలువ చేకూరిత పన్ను

Adda247

79. In Andhra Pradesh State, Gross Fixed Capital Formation as a percentage of Gross State Domestic Product at current prices is one of the indicators to measure the productive potential of

(1) Capital

(2) Income

(3) Investment

(4) Output

80. An indicator of the standard of living of the people in Andhra Pradesh which registered a growth of 13·7 percent as per the advanced estimates of 2011 – 12 is

(1) Per capita output

(2) Per capita income

(3) Per capita expenditure

(4) Per capita consumption

81. In the sectoral contribution to Gross State Domestic Product of Andhra Pradesh, the share of agriculture in 2011 – 12 is

(1) 22·12 percent

(2) 19·20 percent

(3) 18·65 percent

(4) 20·55 percent

82. The outcomes on sustained human development depend on the macroeconomic policies of the Central and State governments with respect to health, education and more importantly on the

(1) Level of GSDP

(2) Growth of investment

(3) Economic growth

(4) Life expectancy

79. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ధరల్లోని స్థూల రాష్ట్ర ఉత్పత్తిలో స్థూల స్థిరమూలధన శాతం దీని ఉత్పాదక సంభావ్య సూచీ అనవచ్చు

(1) మూలధనము

(2) ఆదాయము

(3) పెట్టుబడి

(4) ఉత్పత్తి

80. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2011 – 12 ముందస్తు అంచనాల ప్రకారం 13·7 శాతం వృద్ధిచెందిన ప్రజల జీవన ప్రమాణ స్థాయి సూచిక

(1) తలసరి ఉత్పత్తి

(2) తలసరి ఆదాయము

(3) తలసరి వ్యయము

(4) తలసరి వినియోగము

81. 2011 – 12 లో ఆంధ్ర ప్రదేశ్ స్థూల రాష్ట్ర ఉత్పత్తికి వివిధ రంగాల కూర్పు (contribution) లో వ్యవసాయ రంగం వాటా

(1) 22·12 శాతము

(2) 19·20 శాతము

(3) 18·65 శాతము

(4) 20·55 శాతము

82. నిలకడగల (sustained) మానవాభివృద్ధి ఫలితాలు ఆధారపడేది కేంద్ర రాష్ట్రప్రభుత్వ స్థూల ఆర్థిక విధానాల సంబంధిత అంశాలైన ఆరోగ్యము, విద్య మరియు మిక్కిలి ముఖ్యంగా

(1) స్థూల రాష్ట్ర ఉత్పత్తి స్థాయి

(2) పెట్టుబడి వృద్ధి

